# వ్యాపకం

మధురాంతకం రాజారాం

మూర్తి హాల్లో ఉండగానే నా కెవరో చెప్పారు, "మేష్టరుగారూ! మీ ఇంటి కెవరో బంధువొచ్చినట్టున్నాడు" అని.

ఎవరై ఉంటా రబ్బా? నే నాలోచనలో పడ్డాను. రావలసిందిగా మా బంధువుల కెవరికీ రాసినట్టు గుర్తు లేదు. వాళ్ళంతట వాళ్ళు తామొస్తున్న ట్టుగా అల్టిమేటం జారీ చేయనూ లేదు. ఉరుము గానీ, మెరుపుగానీ లేకుండా ఇలా హఠాత్తుగా వూడిపడ్డ ఆగంతుకు డెవడై ఉంటాడు?

వర్తమానం తీసుకొచ్చి నాకు నివేదించిన వ్యక్తినే అడిగాను "ఆ వచ్చిన మనిషి ఎలా ఉంటాడు?" అని.

"ఉంటాడు లెండి! సన్నగా, పొడుగ్గా, కాయ వాటుగా, కళ్ళద్దాలతో కోర్టు అమీనాలా ఉన్నాడు. చేతిలో న్యూసు పేప రొకటి. ఒక నిమిషమైనా వాన్ని వదిలిపెట్టేటట్టు లేదు. అరుగుపైన తిష్ఠ వేసి చదవడమే చదవడం!"

ఆ మాటమాత్రం నిజమే! బడి వదిలిపెట్టి నేను ఇంటికి వెళ్ళేటప్పటికి గూడా అదే భంగిమలో కూర్చున్న బంధుసత్తముడు అడుగుల సవ్వడి విని పించగానే పత్రికలోనుంచి ముఖం పైకెత్తి 'ఏమిటోయ్! నే నొచ్చేశాను చూశావా!' అన్నట్టు ఒక్కింత పెదవుల కదలికతోనే నన్ను పలకరించే శాడు.

"అరరే, మీరా! ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు! చాలా దూరం వచ్చేశారే!" అని, కాసేపాగి దగ్గర్లో ఎక్కడా మాఆవిడలేకపోవడం గమనించి కాఫీ గీఫీఏమయినా..." అంటూ పొడిగించాను.

"కాఫీ ఏమిటి? వద్దన్నా వినకుండా అమ్మాయి ఏకంగా టిఫినే చేసిపెట్టింది. అయినా నా కిక్కడ పరాయివా ళ్ళేవరున్నారని? నువ్వెంత పాత చుట్టానివో, అమ్మాయీ అంతే గదా!"

కాబోలు ననుకోడానికన్నా గత్యంతరం లేదని నాకు తెలుసు. కానీ మా ఆవిడకు మాత్రం ఆయన పట్ల అంతగా విశ్వాసం కుదిరినట్టు లేదు. వంట గదిలో అడుగు పెట్టగానే ఆమె గబగబా దగ్గరి కొచ్చేసింది.

"ఏమండీ! ఎక్కడో చూసినట్టే ఉంది. సరిగ్గా గుర్తురావడం లేదు. మీ రెవరు, ఏమిటి అని అడగడం ఏం బాగుంటుంది? ఇంతకూ ఎవరండీ ఈయన?"

"ఈయ నెవరో తెలియదా? చింతలూరు చెన్న కేశవులు గారు" అన్నాను.

"అంటే?"

"అవును మరి! నాకైనా తెలిసిం దంతే!"

మా ఆవిడ బిత్తరపోయింది.

మా ఆవిడ దృష్టిలో చెన్నకేశవులు గారికి ప్రాధాన్యం లేకుండా చేశానని గాదు నేను చెప్పడం! నేనుగూడా ఆయన్ను దారంట వెళ్ళే దానయ్యగానే లెక్కగట్టాను. ఆయన రాకకు అంతకు మించిన పరమార్థం ఉండచ్చునని అప్పటికి నేనేం కలగన లేదు గదా!

"అలా వూరి బయటకు వెళ్ళొద్దాం రావోయ్" అంటూ ఆయన ఆ రోజు సాయంకాలం వూరికి దూరంగా తీసుకెళ్ళి, లక్కడొక ఏకాంత ప్రదేశంలో కూచోబెట్టుకుని "నువ్వేమనుకుంటున్నావోగానీ, నే నొక పనిపైనే వచ్చాను లేవోయ్ శంకరం" అనే సరికి నేను ఉలిక్కిపడ్డాను.

మా ఆవిడను బుకాయించడమేమీ కాదు కానీ, నిజానికి చెన్నకేశవులు గారిని గురించి నాకు తెలిసిన వివరాలు చాలా స్వల్పం. పుంగనూరు, పలమనేరు, మదనపల్లి లాంటి పేర్లు ఆయన ప్రసంగంలో తరుచుగా దొర్లుతూ ఉంటాయి గనుక ఆయన జిల్లాలో పడమటి తాలూకాలకు చెందినవాడై ఉండచ్చునని నా వూహ. మహానుభావు డెలా ఆరా తీసి తెలుసుకున్నాడోగానీ, ఇటూ అటూ ఏడు తరాల నుంచీ మా పెద్దల పేర్లన్నీ ఏకరువు పెట్టగలడు. వేర్లు, బోదె, కొమ్మలు, రెమ్మలు అలా ఉండనివ్వండి— మా బంధు వృక్షంలో ఆకులూ, ఈకలూ గూడా ఆయనకు సుపరిచితమే. ఎప్పుడైనా ఎదురు కావడమే ప్రమాదం నడిరోడ్డులోనైనా అరగంటసేపు నిల్చోబెట్టి పరామర్శం వర్షం గుప్పిస్తాడు. మా బంధువుల ఇళ్ళలో జరిగే శుభకార్యాలకు గనుక ఒక హాజరు పట్టీ తయారుచేస్తే, అందులో మొట్టమొదట ఆయన పేరే నమోదు చేయవలసి ఉంటుంది. 'వచ్చాను, వచ్చాను వ్యాస సంతతి వాణ్ణి' అని మును పటి కొకాయన చెప్పినట్టుగా, చెన్నకేశవులుగారు నా కెందుకో అతి పురాతనమైన వ్యక్తిలా కనిపించే వాడు.

సరే, ఆయన పరిచయం సంగతలా ఉంచి మళ్ళీ కథలో కొస్తున్నా —

"చూడవోయ్, శంకరం! తలుచుకుంటేనే ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటావా?" అంటూ ఒక క్షణం ఆగి, ఆయన నా వైపు చూచాడు. ఆశ్చర్యకరమైన విషయమేమిటో తెలియక నేను బిక్క మొహం పెట్టానేమో, ఆయన మరింత ఉత్సాహంతో పుంజుకున్నాడు.

"ఎన్నో వూళ్ళున్నాయి, ఎందరో మనుషులున్నారు. అన్ని వూళ్ళూ దాటి, అందరు మనుషుల్నీ తొలగదోసుకుని నేను నీ దగ్గరకు వచ్చానంటే ఎందువల్ల నంటావు?"

ఇంత దేశంలో చెన్నకేశవులు చూడదగిన, తెలుసుకోదగిన, మాట్లాడదగిన విశిష్ట వ్యక్తిని నేనే కావడం నా కెంతైనా గర్వకారణం. కానీ నాలోని ఆ విశిష్టత ఏమిటో నాకు బోధపడి చావడంలేదు.

"పోనీ, ఇంకొక విధంగా చెబుతాను. మనిషికీ, మనిషికీ మధ్య ఎన్నో రకాల అనుబంధా లున్నాయిగదా! వాటిలో ఏది గొప్పదంటావు?"

ఇదంతా నా పాలిటి కొక ప్రశ్నోత్తర ఉపనిషత్తై పోయింది. ఏ ఒక్క ప్రశ్నకూ సదుత్తర మివ్వలేని నా అశక్తతకు కించపడిపోతూ నేను ముడుచుకు పోయాను. మనిషికీ, మనిషికీ మధ్య అనుబంధాలా? అవును నిజమే! ఏ మనిషికైనా అతడి కుటుంబంలోని సభ్యులతో అనుబంధా లుంటాయి. స్వగ్రామంలోని మనుషులతో అనుబంధా లుంటాయి. ఇంకా చేపట్టిన వృత్తి, వ్యాసంగాలను బటి, మాట్లాడే భాషనుబట్టి, నివసించే దేశాన్ని బట్టి గూడా మనుషుల మధ్య అనుబంధా లుంటాయి. అన్నింటికీ మించి స్నేహానుబంధాలనీ, ప్రణయానుబంధాలనీ ఉన్నాయి. వీటిలో ఏది గొప్పదని అడిగితే ఎలా చెప్పడం?

"అయితే ఈ సారి సూటిగా జవాబు స్ఫురించే ప్రశ్న వేస్తాను. నీకూ, నాకూ మధ్య గల అనుబంధమేమిటంటావు, శంకరం?"

నిజంగా గడ్డుప్రశ్నే! వరుస కాయన నాకు మామగారే కావలసి వస్తాడో, బాబాయే అవుతాడో తెలియదు. ఆ విచికిత్స నుంచీ తప్పుకోదలచి "ఏముందీ! మనది బాంధవ్య బంధమే" నన్నాను.

"అదిగదీ! దగ్గరి కొచ్చేస్తున్నావు. సంకుచితార్థంలోనైతే బంధుత్వం. అదే విశాలార్థంలో చెప్పుకోవాలంటే, మనం ఒకరి కొకరు ఇలా దగ్గరైనందుకు కారణం ఒకే కులస్థులం కావడం! కాదనగలవా, శంకరం?"

'హాస్, ఇంతేనా' అనిపించి, "కులం సంగతి

చెబుతున్నారా?" అని అడిగాను.

"చూశావా! అదే నే వద్దన్నది. కులమంటే అదేమిటో పనికిరాని దైనట్టు మాట్లాడ్డం ఫ్యాషనై పోయింది. చేతల్లో మాత్రం కులతత్వానిదే పైచేయి. ఆ సంగతి మనం గుర్తించాలి. దేశాభిమానాలు, భాషాభిమానాలు మంచివే అయినప్పుడు కులాభిమానమేనా నెల తక్కువగా పుట్టింది? మొదట నిన్ను నువ్వు ఉద్ధరించుకో అన్నాడు గీతాకారుడు. ఎవరి కులాన్ని వాళ్ళు ఉద్ధరించుకోవాలని నే నంటాను. ఏం లేదు. నువ్వొక సాయం చేయదగ్గ స్థితిలో ఉన్నా వనుకో— దాన్ని మొదటి నీ కులం వాడికే చేయ్ — అనేది నా వాదం. నినాదం గూడా! అందరూ అదే చేస్తున్నారు. మనమున్నా ఆ పనే చేయాలి ..."

లోలోపల నాకు చిరుకుగానే ఉన్నా, "అందు కేం చేయాలంటారు?" అన్నాను.

"ఏదీ? అన్ని కులాలకూ సంఘా లున్నాయిగదా! మన కులాని కేదీ?"

పాయింటే! ఇన్నాళ్ళూ అందుకోసం పూనుకొనే వాళ్ళెవరూ లేకపోయారు. ఇప్పుడింక భయం లేదు, చెన్నకేశవులుగారు రంగంలో దిగేశారు గనుక.

"అవునయ్యా! నే నా పని పైనే ఊళ్ళు తిరుగుతున్నాను. సంఘమంటే ఒంటిస్తంభం మేడ కాదు గదా! అది వెయ్యి కాళ్ళ మండపం. కార్యకర్తలు కావాలి. కలవకుంటలో నరసింహులు, పుత్తూరులో శ్రీమన్నారాయణ, రాయలపేటలో నీలకంఠం, ఇంకా అలాంటి వాళ్ళే పదిహేనుమంది దాకా దొరికారు. నువ్వు పదహారో వాడివి. పని ప్రారంభం కావాలంటే కనీసం ఒక యాభై మంది కార్యకర్త లయినా ఉండి తీరాలన్నది నా ఉద్దేశం. ఈ కార్యకర్తలు మొదట మన వాళ్ళ కుటుంబాలు ఎక్కడెక్కడున్నాయో ఆరా తీసి, ఆ జనాభాను గురించిన వివరాలన్నీ సేకరించాలి."

"సేకరించి?"

"అదంతా చాలా ఉంది. జిల్లా స్థాయిలో ఒక సంఘం, దాని కొక కార్యవర్గం, సంఘానికి కార్యస్థానంగా ఒక భవనం ..."



"ఇంతకూ ఈ జిల్లా స్థాయి సంఘం చేయాల్సిన పనులేమిటో చెప్పారుగారు" అంటూ అడ్డు తగిలాను. పుచ్చుకున్న ఔషధం పనిచేయడం మొదలెట్టినట్టుగా చెన్నకేశవులుగారి ప్రతిపాదన వింటున్న కొద్దీ నాలో ఆసక్తి ఉరకలు త్రొక్కుతోంది.

"చేయాలన్న సంకల్పం ఉండాలేగానీ, పనుల కేం తక్కువ? పెళ్ళిళ్ళు కావలసిన అమ్మాయిలుంటారు. వాళ్ళకు సంఘంద్వారా సంబంధాలు చూచి పెట్టచ్చు. నిరుద్యోగులైన అబ్బాయి లుంటారుగదా. వాళ్ళకు ఉద్యోగాలు చూసిపెట్టొచ్చు. అదంతా అలా ఉంచు. కొద్దో, గొప్పో తెలివితేట లైతే ఉన్నాయి గానీ, మన వాళ్ళలో చాలామందికి ఆస్తిపాస్తు లుండడం అరుదు. ఆర్థికంగా వెనకబడిన వాళ్ళు మనకంటే ఎవరున్నారు? మనం ఎలాగైనా ప్రయత్నించి ఈ కులాన్ని 'బాక్‌వర్డ్' జాబితాలో చేర్పించాలి..."

నా ఆనందానికి అవధులు లేక పోయాయనే చెప్పాలి. 'అమ్మాయిలకు పెళ్ళిళ్ళు, అబ్బాయిలకు ఉద్యోగాలు ...' గృహస్థుల కింతకంటే ఆశావహమైన వర్తమానా లేముంటాయి? ఏ కులమైనా సంఘంలో ఒక భాగమే గదా! కులోద్ధరణ పేరుతో సమాజంలో ఒక భాగానికి సేవ చేయడంలో తప్పేముంది? తరచి చూసిన కొద్దీ చింతలూరి చెన్నకేశవులుగారు తలపెట్టిన ఉద్యమం నా కెంతో నచ్చింది. వృత్తానికి కేంద్ర బిందువు లాంటి ఈయన్ను పట్టుకుని దారంట వెళ్ళే దానయ్యగా లెక్కగట్టిన నా అజ్ఞతకు లోలోపల నొచ్చుకున్నాను. నాలాంటి వాళ్ళు ఈయన చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణాలు చేసినా తప్పు లేదు.

మే మలా మాట్లాడుకుంటూ ఉండగానే ప్రొద్దు గ్రుంకింది. చీకటి పడినా వెన్నెల రాత్రే గనుక మేము తొమ్మిది గంటలదాకా అక్కడే కూర్చున్నాము. నా కైతే ఇదంతా కొత్త ఆలోచనే. కానీ చెన్నకేశవులుగారు దాన్ని గురించి క్షుణ్ణంగా ఆలో

2—6—82

చించి, సమగ్రంగా ఒక ప్రణాళికను నిర్ణయించేను కున్నారు. ఇలాంటి సంఘ కార్యాల్లో ముందు నిలిచిన వాళ్ళకు తోడ్పడడం మిగిలిన వాళ్ళ కనీసపు ధర్మం. ఈ కర్తవ్యజ్ఞానం నన్ను చెన్నకేశవులుగారికి మరింత సన్నిహితుణ్ణిగా చేయగలిగింది.

"ముందుగా దీనికి అడ్‌హాక్ కమిటీ లాంటి దేదైనా అవసర మంటారా?" అని ప్రశ్నించాను.

"అబ్బే, ఎందుకు! ఎవరి పనులు వాళ్ళు చేస్తే వచ్చే జనవరికల్లా కొత్త సంఘం ఏర్పాటు చేసి, ఏకంగా ప్రారంభోత్సవమే జరుపుకోవచ్చు. ఏ మినిస్టర్ని పిలవాలా అని ఆలోచిస్తున్నాను."

"మంచిదే. మీరు పై పై వ్యవహారాలన్నీ చూడండి. కార్యకర్తల సహకారం తప్పకుండా ఉంటుంది. ఏం, తేరకు చేస్తారా? కమ్యూనిటీకి మేలు జరిగితే అందరూ బాగుపడచ్చు గదా!"

ఆ రోజు రాత్రి భోజనాలైన తర్వాత "నేను రేపుదయం చీకటితోనే వెళ్ళిపోతున్నానోయ్ శంకరం" అన్నారు చెన్నకేశవులుగారు.

"దేనికీ ఉత్తర ప్రత్యుత్తరాలు అవసర మను కుంటాను. మీ చిరునామా ఇచ్చి వెళ్ళండి" అన్నాను.

"చిరునామా ఏముంది? ఇప్పుడు నే నుండడం టౌన్లోనే! ప్రకాశం పంతులు పార్కుంది గదా, దాని వెనక పసుపు మిద్దె. మా అబ్బాయి సుధాకరాన్ని ఎరగవూ? రెండేళ్ళయింది వాడు మెడిసిన్‌లోగగ్గెక్కి అక్కడే ప్రాక్టీసు పెట్టాడు..."

"అలాగా! నాకు తెలియదే! ప్రాక్టీసెలా ఉంది?" అని అడిగాను.

"ఆ మా టెందుకులే! బొత్తిగా చొరవలేని మనిషయ్యా వీడు! ఈగలు తోలుకుంటున్నాడు. ఎవరి డాక్టర్ల వారి కుండిపోయారు. మనవాళ్ళకైనా వీణ్ణి పేట్రనైజ్ చేయాలన్న బుద్ధి ఉండచ్చు గదా? వూహూ—అయినుంటే ఇక మంగలెందు కన్నట్టు, మన వాళ్ళు ఆమాత్రం బాధ్యత ఫీల్ కావడమంటూ ఉంటే, ఇక లేని దేముంది?"


"ఛీ,ఛీ! ఏం మనుషులండీ! వీళ్ళకు బుద్దెప్పు డొస్తుందో? ప్రిఫరెన్సు మనవాడికే ఇవ్వాలిగదా మరి!"

"సరేలే. నువ్వయితే బుద్ధిమంతుడివి. అందరికీ ఆమాత్రం తెలివితేట లుండద్దూ?"

మరునాటి ఉదయం చెన్నకేశవులుగారు వెళ్ళి పోయారు.

వెళ్ళిన తరవాత పది రోజుల కల్లా ఆయన దగ్గర నుంచి మొదటి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరాన్ని బట్టి చూస్తే ఆయ నింకా పర్యటనలో ఉన్నట్టు తెలిసింది. ఎక్కడికి వెళ్ళినా ప్రోత్సాహం బాగానే లభిస్తోందట. 'ఈ మంచిపని ఈ పాటి కెప్పుడో జరిగి ఉండవలసింది. ఇప్పటి కిలా కుదిరింది. మీ రందరూ నడుము కట్టుకుని ముమ్మరంగా పనిలోకి దిగితే దీన్ని ఒక కొలిక్కి తేగలనన్న నమ్మకం నా కుంది' అని రాశా డాయన.

చెన్నకేశవులుగారు ఇలా వూళ్ళు తిరుగుతూ, వ్యక్తుల్ని కలుసుకుంటూ, ఉత్తరాలు రాస్తూ, కరపత్రాలనీ, చందా పుస్తకాలనీ ప్రెస్సు పనులు




గమనిస్తూ ఉండగానే నాలుగైదు నెలలు గడిచి పోయాయి.

అయితే ఆ తరవాత ఎందుకో హఠాత్తుగా రథానికి బ్రేక్ పడింది. నిండుగా మూడు నెలల పర్యంతం చెన్నకేశవులుగారి అతీ గతీ తెలియకపోతే ఏమనుకోవాలి? ప్రత్యుత్తరాలకోసం వేచి వేచి విసిగి పోయిన తర్వాత ఒక వార్త చెవిదాకా వచ్చింది. ఆయన పట్నంలో లేరట. హైదరాబాద్ వెళ్ళారట. బహుశా సంఘానికి సంబంధించిన కార్యకలాపాలే ఆయన నంత దూరం లాక్కెళ్ళి ఉండవచ్చునని అను కున్నాను.

అయితే ఒకటే. ఎంత హైదరాబా దయితే మటుకు అది తిరిగి రావడానికి వీల్లేనంత దూరంలో లేదు. ఒకవేళ పనులు చక్కబెట్టడంకోసం అక్కడే ఉండవలసి వచ్చిం దనుకున్నా, ఉత్తరాలు రాయడానికి అభ్యంతరం ఉండనక్కరలేదు. అదీ, ఇదీ గూడా లేక పోయేసరికి నా కొక్కింత సందేహం కలిగిన మాట నిజం. ఏం లేదు. వయసు మళ్ళిన రోజుల్లో మితి మీరిన తిరుగుళ్ళు మంచివి కావు. పాపం, చెన్న కేశవులు గారు జబ్బుపడ్డారో ఏమిటో?

ఏ ఉద్యమానికైనా ఒక్కడే నాయకు డుంటా డట. అంకె పక్కన సున్నలు పెట్టుకుంటూ వెళ్ళినట్టు, అనుయాయుల వల్ల అతని విలువ హెచ్చుతుంది. మేము తలపెట్టిన సంఘ నిర్మాణం విషయంలో నాయకుడే పత్తా లేకపోవడంతో ఉద్యమం నానాటికీ నీళ్ళుగారిపో సాగింది. ఇదంతా నా కేమీ బాగుండడం లేదు. అయినా పైసా తేల్చుకో దలచి ఒకసారి టౌనుకే బయలుదేరి వెళ్ళాను. నేను చెన్నకేశవులుగారికోసం వెళ్ళినట్టు తెలియగానే మా బంధువు ఒకాయన బేంమొగం పెట్టి "అరరే, మీ కా సంగతి తెలియదా?" అన్నాడు.

"ఏ సంగతి?" అని ప్రశ్నించాను.

ఈ కాలపు కుర్రాళ్ళు బాగా తెలివిమీరి పోయారు లెండి! ఆ కుర్రాడు లేడూ—అదే డాక్టరు సుధాకరం—అతగాడు తండ్రిగారి ముంగాళ్ళ కడ్డంగా కర్ర పెట్టేశాడు. ముసలాయన బోర్లా బొక్కల పడ్డాడు. నడుము కెక్కడ దెబ్బ తగిలిందో ఏమిటో, ఇంకా పైకి లేచినట్టు లేడు, పాపం!"

"ఏమిటండీ మీ రనేది?" ఆయన చెబుతు దేమిటో అర్థంగాక నేను తెల్లబోయాను.

"కళ్ళు మూస్తూ, తెరుస్తూ శుద్ధ బుద్ధ తారంలా ఉండే వాడు సుమండీ! ఉండి, ఉ అత డొక డాక్టరమ్మను పెళ్ళాడేశాడు. తనతో చదు కున్నదే నట. అయితేమాత్రం? కులం తక్కువ జ్ఞాన ముండద్దూ? అలాంటి పెళ్ళిళ్ళ చేసుకు వాళ్ళకి ఏవో ప్రత్యేక సదుపాయా లున్నాయటగదా ఈ ప్రబుద్ధుడికి గవర్నమెంటు ఉద్యోగమే దొరికిం భార్యాభర్త లిద్దరికీ హైదరాబాద్‌లోనే ఉద్యో చెన్నకేశవులుగారి కొక్కడే కొడుకాయె! ఏం చేస్తా అక్కడే మింగలేక, కక్కలేక ..."

తానొకటి తలిస్తే, భగవంతు డింకొకటి తం మంటే ఇదేనేమో! కుర్రకుంక ఒక్క దెబ్బతో వా నాన్నగారి భావి కార్యక్రమా లన్నింటినీ వమ్ము పారేశాడు. ఈ పరిస్థితిలో ఇక ఆయన ముఖమె తన పాత బంధువుల్ని ఎలా పలకరించ గలడు? ప్రాంతాలకు తిరిగి రావడానికి మనస్కరిం ఆయన హైదరాబాదులో తనకు తాను ప్రవాస విధించుకున్నాడంటే అందువల్లనే కావచ్చు అయితే ఈ అభిప్రాయాన్నిగూడా అచిర కాలంలో మార్చుకోవలసి వస్తుందని అప్పట్లో నే ననుకోలే ఇటీవల ఒక రోజున న్యూస్ పేపరు తిరగేస్తుండ హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశాన్ని గురిం ఒక వార్త కనిపించింది. చెన్నకేశవులుగారు ఘనం ఉపన్యసించడం అందులోని విశేషం. అది క నిర్మూలనకు సంబంధించిన సదస్సు కావడం వార్తా విశేషానికి ప్రత్యేకతను సంతరించే అంశ పాపం క్షమించుగాక! నేను చెన్నకేశవులుగారిని తప్పు పట్టడం లేదు. తప్పొప్పులు బేరీజు వేయడా ముందుగా మానవ స్వభావాన్ని కొంచెం పరిశీలించడ మన ధర్మం. నువ్వు నేరుసెనగ వర్తకం చేస్తావు. ఆ గిట్టుబాటు కాకపోతే చింతపండు వ్యాపారం చేయవా ఒక పార్టీలో ఉంటావు. అది అచ్చిరాకపోతే ఇంక పార్టీకి మారవా? మరింక చెన్నకేశవులుగారిని తప్పు పట్టాల్సిన పనేముంది? మనిషి కేదో ఒక వ్యాపక ఉండడమే ముఖ్యం!